## క్లుప్తంగా

### వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

**ఉట్నూర్‌రూరల్:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఎక్స్‌రోడ్డు, కొత్తగూడ చెక్‌పోస్టల వద్ద పోలీసుల వాహనాల తనిఖీ చేపట్టారు. గురువారం కొత్తగూడ చెక్‌పోస్ట్ వద్ద ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. పత్రాలు లేకుండా అధిక డబ్బులు, మద్యం, అక్రమంగా సరఫరా చేయకూడదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు.

### 'బీఆర్‌ఎస్‌వీ మోసపూరిత హామీలు'



మాట్లాడుతున్న అధ్యక్షుడు సుభాష్

**ఎదులాపురం:** బీఆర్‌ఎస్‌వీ మోస పూరిత హామీలని ఐఎఫ్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరాల సుభాష్, జగన్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కుమురం భీం భవన్‌లో గురువారం మాట్లాడారు. బీఆర్‌ఎస్ మెనిఫెస్టోలో అన్ని వర్గాలను విస్మరించిందన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగుల గురించి ప్రస్తావన లేకుండా మెనిఫెస్టో రూపొందించారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. సమావేశంలో నితిన్, వినోద్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

### 'కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మరు'

**నేరడిగొండ:** కాంగ్రెస్, బీజేపీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బొందిడి, దర్బ, దర్బతండా గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆడే జనార్దన్, రాథోడ్ సుభాష్, జాదవ్ సుజిల్, కైలాస్, సాబ్లే నానక్ సింగ్, ప్రతాప్ సింగ్, పండరి, శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### మద్యం పట్టివేత

**బోథ్:** మండలంలోని సొనాల గ్రామ శివారులో అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో గురువారం దుకాణంపై దాడి చేయగా రూ.3, 430 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమంగా మద్యం అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### ఇంటింటా ప్రచారం

**తాంసి:** మండలంలోని పొన్నారి గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ అరుణ్, అశోక్, రఘు, లింగారెడ్డి, రమణ, ఆనంద్ పాల్గొన్నారు.

### ఈవీఎంలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

**బోథ్:** బోథ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం తహసీల్దార్, నాయిబ్ తహసీల్దార్, సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. అధికారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఎన్నికల సమయంలో ఈవీఎంలో ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అధికారులు జాగ్రత్త ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, నాయిబ్ తహసీల్దార్లు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

### గర్భిణులకు అల్పాహారం పంపిణీ

**తలమడుగు:** మండల కేంద్రంలో బ్లూ భీమ్ యువజన సంఘం నాయకులు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులుకు అల్పాహారం పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు గోంటిముక్కల ప్రేమేందర్, డాక్టర్ హరీష్, భూమన్నా, శేఖర్, ప్రసాద్, వంశీ, నాని, అనిల్ పాల్గొన్నారు.

## పాదయాత్రగా

# దేవీ దర్శనానికి..

**ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి దుర్గానగర్ శ్రీనవశక్తి దుర్గామాత ఆలయం వరకు గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను ఎమ్మెల్యే జోగు రామన్న ప్రారంభించారు. భక్తులు అమ్మవారి భక్తి గీతాలు పాడుతూ.. దుర్గామాత ఆలయానికి చేరుకొని పూజలు చేశారు. పాదయాత్రలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసినీ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రంగినేని మనీష, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, బీజేపీ నాయకులు లాలామున్న పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జోగు రామన్న



పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీష, నాయకులు

# ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం



గ్యారెంటీ పథకాలను వివరిస్తున్న సుజాత

**కైలాస్‌నగర్:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. గురువారం పటణంలోని ఇందిరానగర్, రణదీవేనగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అమలు చేసే ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులను నమ్మవద్దని, ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అంబకంటి అశోక్, టౌన్ అధ్యక్షుడు గుడిపల్లి నగేశ్, వసీం, నాందేవ్, ప్రభాకర్ రెడ్డి, మోతీరాం పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే రామన్నను నిలదీయాలి**

**బేల:** నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే జోగు రామన్న ప్రజలకు చేసిందేమి లేదని, ఎన్నికల పేరుతో మరోసారి గ్రామాలకు వస్తున్న ఎమ్మెల్యేను నిలదీయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2018 మేనిఫెస్టోలో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, నాయకులు వాంఖడే వామన్, సామ రూపేష్‌రెడ్డి, కన్యరాజు, మడావి చంద్రకాంత్, ఠాక్రే విపిన్, ఎండీ అఖిల్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..**

**ఇంద్రవెల్లి:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పరిశ్రమల శాఖ రిటైర్డ్ జనరల్ మేనేజర్, కాంగ్రెస్ నాయకుడు జాదవ్ కిషన్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని అందునాయక్‌తండా, ఏమాయికుంట, సమాక గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏరుకొండ విజయసాగర్, కనకరావు, మడావి లక్ష్మీకాంత్, ఉషార్‌సింగ్, నిత్యాన్‌సింగ్, జగన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం'

**కైలాస్‌నగర్:** గత 15 ఏళ్లుగా ఎమ్మెల్యే జోగు రామన్న కొబ్బరికాయలు కొట్టడమే తప్పా ప్రజా సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీలేదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేఆర్‌కే కాలనీవాసులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వకుండా ఎమ్మెల్యే మోసం చేశారని మండిపడ్డారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు రాలేదని, రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. మద్యం, మాంసం, డబ్బులు పంపించి మళ్లీ గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. అంతకు భుక్తాపూర్, తాటిగూడ, బ్రాహ్మణ్‌వాడ, మోచిగల్లీ కుమార్‌పేట్, శివాజీచౌక్‌లో పర్యటించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్ రావు, షకీల్, తిరుమల్ రెడ్డి, మీరాబాయి, తదితరులు పాల్గొన్నారు.



గ్యారెంటీ పత్రాలు చూపుతున్న శ్రీనివాసరెడ్డి

# టికెట్ ఎవరికి వచ్చినా సహకరిస్తాం

**బోథ్:** బోథ్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి వచ్చినా.. తాము సహకరిస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ ప్రకటించిన డిక్లరేషన్‌లు, గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పట్టణ అధ్యక్షుడు సల్ల రవి, ఎంపీటీసీ రజియాబేగం, అహ్మద్, రహీమోద్దీన్, హఫీజ్, తబ్రేజ్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

# ఇంటింటికీ బీఆర్‌ఎస్ పథకాలు

**దస్తురాబాద్:** ఇంటింటికీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయని.. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరించి ఆ కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, జెడ్పీటీసీ సంతపురం శారద, సర్పంచ్‌లు శంకర్, సురేశ్ నాయక్, భూమేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్యయాదవ్, రాజనర్సయ్య, జయలక్ష్మి, సంతోష్, రాజు, శ్రీశైలం, సుధాకర్, రమేశ్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

**జాన్సన్‌నాయక్‌ను గెలిపిస్తామని ప్రతిజ్ఞ**

**పెంబి:** ఖానాపూర్ ఎమ్మెల్యేగా జాన్సన్ నాయక్‌ను గెలిపిస్తామని మండలంలోని అంకెన గ్రామస్తులు సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండలంలోని కర్ణంలొద్ది, రాయదారి, కోరకంటి, పోచంపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.



కార్యకర్తలతో మట్లాడుతున్న జాన్సన్‌నాయక్

### అలరించిన దాండియా



దాండియా ఆడుతున్న మహిళలు

**ఇచ్చోడ:** మండల కేంద్రంలోని టీచర్స్‌కాలనీలో గురువారం దుర్గాదేవి మండపం వద్ద చేసిన దాండియా నృత్యం ఆకట్టుకుంది. ప్రతీ రోజు సాయంత్రం 9 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మహిళలు దాండియా నృత్యంతో సందండి చేస్తున్నారు.

### ఏఎంసీ మాజీ చైర్మన్‌ను కలిసిన బోథ్ ఎమ్మెల్యే

**నేరడిగొండ:** బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఏఎంసీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ సింగ్‌ను కొర్టికల్(బి) గ్రామంలో హైదరాబాద్ వెళ్తుండగా గురువారం కలిసినట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో చేరుతుండడంతో ఆయనను కలవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. జెడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరనున్నారు. దీంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారనున్నట్లు తెలుస్తోంది.

### ప్రచార రథం సిద్ధం



**నేరడిగొండ:** బీఆర్‌ఎస్ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ తన ఎన్నికల ప్రచార రథాన్ని సిద్ధం చేసుకున్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన నివాసం వద్ద ప్రచారం రథం కనిపించింది. పూజలు చేయించిన అనంతరం ప్రచార రథం ద్వారా ఎన్నికల ప్రచారం చేయనున్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

**ఇంద్రవెల్లి:** హెల్ప్‌వీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని హెల్ప్‌వీల్ ఫౌండేషన్ వ్యవస్థపకుడు కాంబ్లే అతిష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

### నేడు కుంకుమార్చన

**ఇచ్చోడ:** మండల కేంద్రంలోని టీచర్స్‌కాలనీలో నవ ప్రసన్న దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాత్రికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### టీడీపీ టికెట్ కోసం దరఖాస్తు

**కైలాస్‌నగర్:** టీడీపీ పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఆకుల రాము ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. గురువారం జిల్లా నాయకులతో కలిసి హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీలకు కంచుకోటగా నిలిచిన ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన తనకు ఈఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని దరఖాస్తు అందజేశాడు.

# సంబురంగా బతుకమ్మ..



బతుకమ్మ ఆడుతున్న ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది

**ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో గురువారం ఆదిలాబాద్ డెంటల్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.ప్రమోద్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, కోశాధికారి చిన్మయ్ వరేఖ, వైద్యులు మాలతిరెడ్డి, రాధిక, దీపిక, కావ్యనాయక్, అమూల్య, భావన, అక్షతరెడ్డి, కళ్యాణి పాల్గొన్నారు.

**తెలంగాణ సంస్కృతి ఎంతో విశిష్టం**

**ఆదిలాబాద్:** తెలంగాణ సంస్కృతి ఎంతో విశిష్టమైందని ఆదిలాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సోలోమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో గురువారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీ మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మ ఆడుతూ.. నృత్యం చేశారు. అనంతరం సోలోమన్ మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.

# భరోసా లేని కాంగ్రెస్ పథకాలు

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

**ఆదిలాబాద్‌రూరల్:** కాంగ్రెస్ హామీలు, పథకాలకు భరోసా లేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు బుట్టదాఖలు చేయడం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వెన్నతో పెట్టిన విద్యనన్నారు. కర్ణాటకలో రైతులకు పండించిన పంటలు ఎండిపోతున్నప్పటికీ అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదన్నారు. అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, ఎంపీపీ గండ్రత్ రమేశ్, కుమ్ర లక్ష్మి రాజు, బొమ్మకంటి రమేశ్, సెవ్వ జగదీష్, జంగుబాపు, బుచ్చన్న, కిషన్ పాల్గొన్నారు.

**ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి**

**ఆదిలాబాద్:** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని స్వీపర్స్ కాలనీలో గల మైసమ్మ తల్లి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు కళావతి, దుర్గమ్మ, బూదమ్మ, కమల, పద్మ, రాధ, జయ, సురేశ్, శ్రీకాంత్, గౌతమ్, అనిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

**ఆదిలాబాద్‌టౌన్:** జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్ పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. గురువారం ఎమ్మెల్యే జోగు రామన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 65 ఏళ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్‌లు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అశ్రఫ్, గంగారెడ్డి, యాసం నర్సింగ్, కోవ రవి పాల్గొన్నారు.

# 'సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి'

**బజార్‌హత్నూర్:** సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని ఆదిలాబాద్ మాజీ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే బోథ్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరచ లావణ్య సాయన్న, ఎంపీటీసీ లక్కం తిరుమల, ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీపీలు తుల శ్రీనివాస్, సజన్, తాంసి జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్ సింగ్ పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి**

**తలమడుగు:** బీఆర్‌ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్, సీనియర్ నాయకులు కేదారేశ్వర రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉండం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కంది పోచ్చుబాయి నర్సింహులు, సాకే ఆనంద్, రాజేశ్వర్, అభిరామ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రవెల్లి:** ఆదివాసీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిద్దామని ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివాసీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, సర్పంచ్ జాదవ్ లఖన్, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్, కోసెంగా సుంకట్‌రావ్, కనక తుకారం, కోరెంగా సుంగు, కనక హనుమంత్‌రావ్, తోడసం హరిదాస్, కుంర రాంషావ్, తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: సమావేశమైన నాయకులు

### దుర్గమ్మా సల్లంగా చూడమ్మా

**నేరడిగొండ:** దుర్గమ్మా సల్లంగా చూడమ్మా అంటూ కుమారి గ్రామంలో మహిళలు బోనాలతో గురువారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓర్స రాజు యాదవ్, కుమారి పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఇంద్రవెల్లి:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. మండల కేంద్రంలోని సర్వజనిక్, అందుతండా పాటు ఆయా దుర్గాదేవి మండపాల వద్ద మహిళలు, యువతులు దాండియా ఆడుతున్నారు.

**ఘనంగా కుంకుమార్చన**

**బజార్‌హత్నూర్:** మండలంలోని గిర్నూర్, దేగామ గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకుని, దుర్గాదేవి మండపాల వద్ద గురువారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**దుర్గామాతకు పూజలు**

**తాంసి:** మండలంలోని జామిడి గ్రామంలో దుర్గామాతకు గురువారం సాయంత్రం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ కుంట సరితా కేశవ్ రెడ్డి దంపతులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు